# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 38 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 26, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి



## తెలంగాణ టీడీపీ కమిటీలు రద్దు

2లో




## గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతాం

- గచ్చిబౌలి స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు25(నమస్తే ఉదయం):

క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ స్థాయికి చేరుకోలేక పోయింది. క్రీడలను ప్రోత్స హించేందుకు మా ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోంది. తెలంగాణ యువతను క్రీడల వైపు మళ్లిం చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. క్రీడలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ వేదికగా మాట ఇస్తున్నా. గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్ గా తీర్చిదిద్దుతాం. ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే అకడమిక్ ఇయర్‌లో ప్రారంభించబోతున్నాం. అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను తీసుకొచ్చి క్రీడలకు శిక్షణ అందిస్తాం. ఒలింపిక్స్ ను హైదరాబాద్‌లో నిర్వహించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో మన స్టేడియంలను తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రికి తెలిపాం. దేశంలోనే క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం.





## చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం

- విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలు
- మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది
- హరే కృష్ణ హెరిటేజ్ టవర్ శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు25(నమస్తే ఉదయం):

జీవితంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నా జన్మ సుకృతం. కాంక్రీట్ జంగిల్ లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించేందుకు ఇక్కడ హెరిటేజ్ టవర్ నిర్మిచడం గొప్ప విషయం.

ఈ టవర్ 430 అడుగుల ఎత్తు నిర్మితం కావడం రాష్ట్రానికి గర్వకారణం. 36 లేదా 40 నెలల్లో ఈ టవర్ నిర్మణం పూర్తి అవుతుంది. అది మళ్లీ మనమే ప్రారంభించు కుందాం. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప సందర్భం. వందేళ్ల క్రితమే హైదరాబాద్ ను నిజాం లేక్ సిటీగా అభివృద్ధి చేశారు.కోట్లాది మంది దాహార్తిని తీర్చే చెరువుల పరిధిలో విలాసాల కోసం కొందరు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. నగరానికి తాగునీరు అందించే గండిపేట్, హిమాయత్ సాగర్ లోకి ఫామ్ హౌస్ ల నుంచి వ్యర్థజలాలు వదులుతున్నారు. వీటిని ఇలాగే వదిలేస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి వ్యర్థమే.అందుకే హైడ్రా ద్వారా చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం.



కురుక్షేత్ర యుద్ధం సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో.. చెరువుల ఆక్రమనలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తుంది. ఇది రాజకీయాల కోసం, రాజకీయ కక్షల కోసం చేపట్టిన కార్యక్రమం కాదు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం.

ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా చెరువుల ఆక్రమణదారుల భరతం పడతాం. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది. విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్, క్యాన్సర్ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ ను సహకారం కోరుతున్నాం. ఇందుకోసం ప్రభుత్వం వైపు నుంచి మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం.

## ఎఫ్‌టిఎల్‌లో ఉన్న ప్రభుత్వ నిర్మాణాలను కూలుస్తారా?

రాజేంద్రనగర్, ఆగస్టు25(నమస్తే ఉదయం):




హైడ్రాకు చట్టబద్ధత లేదని హైదరాబాద్ ఎంపీ, మజ్లీస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆదివారం శాస్త్రిపురం కాలనీలో గల తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొందరు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు ఆయనపై విధంగా సమాధానమిచ్చారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎఫ్ టి ఎల్ లోనే ఉందని, తాను హైస్కూల్ చదువుకునే సమయంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు వెళ్తున్న సందర్భంగా అక్కడ అన్ని నీళ్లు ఉండేవని అని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూలుస్తారా... అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్ అంతా ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని, హిమాయత్ సాగర్‌లో గల సీసీఎంబీ కార్యాలయం ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉందని దాన్ని కూడా కూలుస్తారా అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న నూతన వక్ఫ్ బోర్డు చట్టం అంతా లోప బుయిష్టంగా ఉందన్నారు.



## మణికొండ చిత్రపురి కాలనీలో 225 విల్లాలకు నోటీసులు

గండిపేట్,ఆగస్టు 25(నమస్తే ఉదయం):

నిబంధనలు అతిక్రమించి నిర్మించిన నిర్మాణాలపై అధికారులు కొరడా ఝులిపిస్తూ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు.మణికొండ చిత్రపురి కాలినీలోని 225 విల్లాలకు నిర్మాణ అనుమతులు లేవంటూ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీచేశారు.జీవో నంబర్ 658 కు విరుద్ధంగా విల్లాలను నిర్మించినట్లు గుర్తించారు.జీం1 అనుమతులు తీసుకుని జీం2 నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు.గత పాలకవర్గం దొంగచాటున అనుమతులు పొందినట్లు తేల్చారు.15 రోజుల్లోగా నోటీసులకు రిప్లై ఇవ్వాలని సూచించారు.గత పాలకవర్గం తప్పుడు నిర్ణయం వల్ల చిత్రపురి సొసైటీకి రూ.50 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వాటిలో తెలిపారు. చిత్రపురిలో జరిగిన అవకతవకల గుట్టును రట్టు చేయాలంటూ ఫిర్యాదులు రావడంతో మణికొండ మున్సిపల్ కమిషనర్ నోటీసులు జారీచేశారు. కాగా,సొసైటీ సభ్యులు అనుమతి తీసుకున్న దానికంటే అదనంగా 7 విల్లాలను అక్రమంగా నిర్మిస్తున్నారు.గుర్తించిన హైడ్రా అధికారులు.ఈ నెల 21న వాటిని నేలమట్టం చేశారు.



## హైడ్రా.. హల్‌చల్

- అక్రమ కట్టడాలపై బుల్డోజర్లు
- నాగార్జుననూ వదలని హైడ్రా
- 18 చోట్ల కూల్చివేతలు
- 100 ఎకరాల్లో కట్టడాలు ధ్వంసం

హైదరాబాద్,ఆగస్టు25(నమస్తే ఉదయం):

హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఇప్పటివరకు హైడ్రా చేపట్టిన కూల్చివేతలపై తాజాగా ప్రభుత్వానికి ఓ నివేదిక అందజేశారు. నగరం నలువైపులా కొన్ని చెరువులు, కుంటలు, నాలా లతో పాటు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపైకి హైడ్రా బుల్డోజర్స్ వెళ్తోన్న సంగతి తెలిసిందే. నిన్నటివరకు హైడ్రా చేపట్టిన కూల్చివేతలు ఒక ఎత్తయితే.. నిన్న కూల్చిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ మరో ఎత్తు. ఇదేకాకుండా ఒకరి ద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు సైతం చెరువులను, కుంటలను కబ్జా చేసి నిర్మించిన స్థలాల్లోని నిర్మాణాలను సైతం హైడ్రా కూల్చివేసింది.

మిగతా.. 2లో



## హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్
- రేవంత్ రెడ్డి నీకు అప్పులు గురించి మాట్లాడే హక్కు ఉందా?
- డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో 65 వేల కోట్ల అప్పు చేసింది.
- రుణమాఫీ పై మంత్రులు తలా తోక లేని మాటలు మాట్లాడుతున్నారు
- వెంటనే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- జ్వరాలతో రాష్టం అతలాకుతం అవుతోంది
- రాష్టంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించే పరిస్థితి ఏర్పడింది
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్టు25(నమస్తే ఉదయం):

విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రతి ఇంటిలో ఇద్దరు జ్వరంతో బాధ పడుతున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రజల్ని పట్టించుకోవటం లేదు. ప్రభుత్వం ప్రత్యర్థులపై విషంచిమ్మే ప్రయత్నం చేస్తోంది. విష జ్వరాలపై పత్రికల్లో పతాకశీర్షికన వార్తలు వస్తున్నాయి.

డెంగ్యూతో మరణించారని రోజు వార్తలు వస్తున్నాయి. పిట్టల్లా గా ప్రజలు రాలిపోతాఉంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో గజగజ లాడుతున్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రయత్నం చేస్తోంది. హైడ్రా పేరుతో హైడ్రామా నడుపుతోంది.

మిగతా.. 2లో







## లక్ష్యాన్ని సాధించేందుకు నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు25(నమస్తే ఉదయం):

ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగులు నిజాయితీ, అంకితభావంతో పని చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండాపారదర్శకంగా సేవలు అందించాలని కోరారు. అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, అద్దె వాహనాల ఛార్జీలు మొదలైన వాటికి అవసరమైన బడ్జెట్ అవసరాలను త్వరలో క్లియర్ చేస్తామని ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

రిజిస్ట్రేషన్ శాఖకు శాశ్వత ప్రభుత్వ భవనాల ఆవశ్యకతను మంత్రి ప్రస్తావిస్తూ, త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తున్నామని, దీని కింద అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రెండేళ్లలో ప్రభుత్వ భవనాల్లో పనిచేయడం ప్రారంభిస్తాయన్నారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న బెస్ట్ ప్రాక్టీసులను మన రాష్టంలో కూడా పాటించేలా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించేందుకు వీలుగా కొత్త టెక్నాలజీలను అవలంబించాల్సిన అవసరాన్ని కూడా తెలిపారు.

ప్రభుత్వ కార్యదర్శి, స్టాంపులు రిజిస్ట్రేషన్ల కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి రిజిస్ట్రేషన్ శాఖ పనితీరు గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు. 2014లో రూ.2,746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గతేడాది 14,588 కోట్లకు చేరుకుందని తెలిపారు. మంత్రి మార్గదర్శకత్వంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు సజావుగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వార్షిక నివేదికను కూడా మంత్రి విడుదల చేశారు. రెవెన్యూ సమీకరణ, శాఖ పనితీరు, శాఖకు సొంత భవనాలు, డిపార్ట్మెంట్ బడ్జెట్ ఆవశ్యకత మొదలైన వాటిపై శాఖ సీనియర్ అధికారులు తమ అభిప్రాయాలను అందించారు. ఈ సమావేశంలో అదనపు ఐజీలు, డీఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- 2026 నాటికి పునరాభివృద్ధి పనులు పూర్తి
- కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్

సికింద్రాబాద్,ఆగస్టు25(నమస్తే ఉదయం):

శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునిక రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దు తున్నామని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ పేర్కొన్నారు. సుమారు రూ. 700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను 2026 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నా మని తెలిపారు. ఇప్పటివరకు 27 శాతం పనులు పూర్త య్యాయని చెప్పారు.

శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, తదితర రైల్వే అధికారులతో కలిసి రవ్‌నీత్ సింగ్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను సందర్శించి పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ, దక్షిణమధ్య రైల్వే పరిధిలో రూ.5,000 కోట్లకు పైగా అంచనా వ్యయంతో 119 రైల్వే స్టేషన్లను

మిగతా.. 2లో



జనరల్ న్యూస్ GENERAL NEWS
సోమవారం ● 26, ఆగస్టు 2024
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక




# చిన్న జాత్రం గ్రామంలో అషుర్ ఖానాను అభివృద్ధి చేయాలి

**రాజేంద్రనగర్, ఆగస్టు25(నమస్తే ఉదయం):** మహబూబ్ నగర్ జిల్లా నారాయణ పేట మండలం చిన్న జాత్రం గ్రామంలో గల అషుర్ ఖానాను సందర్శించి అభివృద్ధి చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్ శనివారం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా షరీఫ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్వాన్ ఎంఎల్ఏ కౌసర్ మోహియుద్దిన్ రాసిన లేఖను కూడా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కు అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ షరీఫ్, ఆయన కుమారుడు రాఘవేంద్ర కాలనీ మజ్లీస్ అధ్యక్షుడు మమ్మద్ అర్బాజ్‌లు మాట్లాడుతూ... చిన్నజాత్రం గ్రామంలో ఉన్న అషుర్ ఖానా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఎమ్మెల్యే కౌసర్ మొహి యుద్దీన్ సహకారంతో వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా ఉన్న సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్‌ని కలిసి బాగు చేయాలని కోరడం జరిగిందన్నారు.

# కామ్రేడ్ మగ్దూం మహినోద్దీన్‌కు ఘనంగా నివాళ్ళు

**హైదరాబాద్, ఆగస్ట్ 25(నమస్తే ఉదయం):** కామ్రేడ్ మగ్దూం మహినోద్దీన్ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ



వక్ఫ్‌బోర్డు చైర్మన్ వినతిపత్రం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ షరీఫ్

, రాష్ట్ర సమితి సభ్యులు కలకొండ కాంతయ్య , రమావత్ అంజయ్య నాయక్ ,సిపిఐ పార్టీ ఆఫీస్ కార్యదర్శి గోవింద్ , శ్రీమాన్, శ్రీరాములు, బోడ అంజయ్య, రాజమౌళి సిపిఐ నాయకులు జర్పుల శివనాయక్ వేముల బుచ్చయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# హైడ్రా.. హల్‌చల్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో చెరువులను, నాలా లను ఆక్రమించి అక్రమ కట్టడాల నిర్మాణం చేపట్టిన వాళ్ల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. హైడ్రా కూల్చబోయే తరువాతి జాబితాలో ఇంకా ఎవరె వరు ఉండుంటారు అనే సస్పెన్స్ అందరిలోనూ ఉంది.

ఈ నేపథ్యంలోనే హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక అందించడం ప్రస్తుతం అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. హైడ్రా నివేదికలో ఏముందనేదే ఆ ఆసక్తికి కారణమైంది.

ఇంతకీ హైడ్రా నివేదికలో ఏముంది ? హైదరాబాద్ నగరం పరిధిలో ఇప్పటి వరకు 18 వేర్వేరు చోట్ల కూల్చివేతలు చేపట్టినట్లు హైడ్రా నివేదికలో పేర్కొంది.

ఆ జాబితాలో అక్కినేని నాగార్జున, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావు, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబిన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా, మంథని బీజేపి నేత సునిల్ రెడ్డి, నందగిరి హిల్స్‌లో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరుడు నిర్మించిన కట్టడం, ప్రొ కబడ్డీ లీగ్ యజమాని అనుపమ, కాంగ్రెస్ నేత పల్లంరాజు సోదరుడికి చెందిన నిర్మాణాలు ఉన్నాయి.

ఇవేకాకుండా బంజారా హిల్స్, లోటస్ పాండ్, అమీర్‌పేట, గాజుల రామారం, మన్సూరాబాద్ ప్రాంతాల్లోనూ అక్రమ నిర్మా ణాలపై ఫోకస్ చేసినట్టు హైడ్రా నివేదికలో పొందుప రిచారు. 18 చోట్ల కూల్చిన నిర్మా ణాల మొత్తం స్థలం 43.94 ఎకరాల వరకు ఉందని హైడ్రా తమ నివేదికలో స్పష్టంచేసింది. ఈ అధికారిక నివేదిక ప్రభుత్వానికి అందక ముందు వరకు హైడ్రా కూల్చిన నిర్మాణాల స్థలాల మొత్తం దాదాపు 100 ఎకరాల వరకు ఉంటుందనే టాక్ వినిపిం చింది. కానీ అసలు స్థలం అందులో సగమేనని ఈ నివేదిక వెల్లడించింది.

# ఎయిర్‌పోర్ట్ తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లా డుతూ, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా..రైల్ నిలయంలో శనివారం కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్‌తో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు.

# భారతదేశంలో ప్రతిభకు గౌరవం లేదు

## 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో మాట్లాడిన రాహుల్

**యూపీ,(నమస్తే ఉదయం):**

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాయ్‌బరేలీలో చెప్పులు కుట్టే వ్యక్తిని కలిసిన అనుభవాన్ని పంచుకున్నారు. "అతను చాలా తేలికగా చేసేది నేను 2 సంవత్సరాలైనా చేయలేను. ఇప్పటికీ చెప్పులు కుట్టే వాడిని ఎవరూ గౌరవించరని అతను నాకు చెప్పారు.



భారతదేశంలో ప్రతిభకు గౌరవం లేదు" అని రాహుల్ తెలిపారు. రాహుల్ జూలైలో చెప్పులు కుట్టే వ్యక్తిని కలిసిన విషయం తెలిసిందే.

# దయానంద విద్యామందిర్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక శ్రావణమాస యజ్ఞాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి ,ఆగస్టు25(నమస్తే ఉదయం):**

గద్వాల పట్టణం దయానంద విద్యా మందిర్ లో సామూహిక శ్రావణమాస యజ్ఞాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈనెల 5వ తేదీ నుండి ప్రతిరోజు ఇంటింటా, పల్లె పల్లెలో నిత్యాగ్నిహెూత్రం హెూమాలు నిర్వహించారు. ఆదివారం సామూహిక శ్రావణమాస యజ్ఞం మరియు పూర్ణాహుతి ఘనంగా 50 మంది జంటల దంపతులు పాల్గొని యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఆర్య సమాజ్ ప్రతినిధి సభ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ఆర్య సమాజ్ అధ్యక్షులు విట్టల్ రావు ఆర్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పవిత్ర హవన కార్యక్రమము ఈ శ్రావణమాసంలో వేద పండితులు, వైదిక ధర్మ ప్రచారకులు డి. నళినిఆచార్య మాజీ డి.ఎస్.పి యజ్ఞ బ్రహ్మ వేద ప్రచారకురాలు వేద యజ్ఞ పరిరక్షణ సమితి వీరి పౌరోహిత్యంలో 50 మంది దంపతులు సామూహిక శ్రావణమాస యజ్ఞ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో దయానంద విద్యామందిర్ గద్వాల ప్రాంగణంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆచార్యులు మాట్లాడుతూ... పంచ మహా భూతములను శుద్ధి చేయుటకు మూలాధారమే యజ్ఞమని ఈ యజ్ఞం చేయటం వలన వర్షములు కురిసి... పంటలు పండి... ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ఆచార్యులు ఆర్య సమాజ్



అధ్యక్షులు విట్టల్ రావు ఆర్య అన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద విద్యా మందిర్ గద్వాల కరస్పాండెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య ,ప్రిన్సిపల్ అరుణాత్ రెడ్డి ,హెడ్మాస్టర్ సత్యకుమార్ ,హరిచరణ్, గోపీ, నవీన్, సంపత్ కుమార్, హెడ్ మిస్ అనిత, వరలక్ష్మి, సుజాత, రూప, హేమలత ,కళ్యాణి, రజిత, ఉమా, గౌతమి, మహేశ్వరి ,రజని, పాఠశాల పీఈటీలు తిమ్మన్న,కళ్యాణ్, విశ్వ



హిందూ పరిషత్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు అడ్వకేట్ రాజశేఖర్ రెడ్డి, అడ్వకేట్ గంగాధర్ , బిజెపి నాయకులు అయ్యప్ప రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు, విద్యార్థినిలు ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి: ఎస్ఎఫ్ఐ

**గద్వాల, ఆగస్టు25(నమస్తే ఉదయం):**

నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో కూడా పాఠశాల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నాయకులు నరసింహ కిరణ్ డిమాండ్ చేశారు,ఆదివారం పట్టణంలోని వివిధ ప్రైవేటు విద్యా సంస్థలను సందర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య విశ్వ భారతి సంస్కార్ అగస్త్య నోబుల్ సత్యసాయి సహా పలు ప్రైవేటు విద్యాసంస్థలను సందర్శించామని అన్నారు ప్రైవేటు విద్యా సంస్థలు రెండవ శనివారం ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలలో కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులను నిర్వహిస్తున్నారని విమర్శించారు పదవ తరగతి విద్యార్థులకు మాత్రమే కాకుండా 6, 7 ,8, 9 తరగతులకు కూడా ఐఐటీ పేరుతో తరగతులను పరీక్షలను నిర్వహిస్తున్నారని విమర్శించారు సాధారణ సమయంలోనే ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా సమయపాలన పాటించకుండా ఉదయం నుండి రాత్రి వరకు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలు చివరికి సెలవు రోజులలో కూడా విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు విశ్రాంతి విరామం లేకుండా విద్యా సంస్థలను నడపడం సరైనది కాదన్నారు చిన్నారుల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ విద్యా ప్రణాళికను రూపొందించారని కానీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు మాత్రం విద్యాశాఖ, విద్యాశాఖ అధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోకుండా తరగతులను నిర్వహిస్తున్నారని విమర్శించారు.

సెలవు రోజులలో నిర్వహించే తరగతుల గురించి ప్రైవేట్ యాజమాన్యాలను ప్రశ్నించగా అందరూ నిర్వహిస్తున్నారు కాబట్టి తాము నిర్వహిస్తున్నామని అత్యంత నిర్లక్ష్యంగా బాధ్యతరాహితంగా సమాధానాలు చెబుతున్నారని విమర్శించారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేశామన్నారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయివేటు పాఠశాలలు నడుచుకోకకపోతే కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకుని పని చేస్తోంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు. ప్రజల పక్షాన నిబద్ధతగా పని చేసిన వ్యక్తి పల్లా. కాంగ్రెస్ కండువా కప్పుకోండి.. లేకపోతే ఇబ్బంది పెడతాం అన్నట్లు రేవంత్ తీరు. అక్రమ కేసులు పెడతాం.. మీ ఆస్తులు కూల్చేస్తాం అనే ధరణితో రేవంత్ ప్రభుత్వం పని చేస్తోంది.

పటాన్ చెరువు ఎమ్మెల్యేపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టారు. 300 కోట్ల ఫైన్ వేసి నానా ఇబ్బందులు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పారు. కాంగ్రెస్ కండువా కప్పగానే మైనింగ్ కేసు అటకెక్కింది. పల్లా రాజేశ్వర్రెడ్డిని ఇబ్బందిపెట్టేలా అక్రమ కేసులు పెడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లాపై 6 కేసులు పెట్టారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి భార్య, పిల్లలపై కూడా కేసులు పెట్టారు. మానసికంగా.. పొలిటికల్‌గా.. ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వం కుట్ర.

న్యాయం లేకుండా.. నోటీసులు ఇవ్వకుండా హైడ్రా పేరుతో డ్రామాలు. పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీ లు ఒక్క ఇంచు ప్రభుత్వ భూమి ఉంటే చెప్పండి 24గంటల్లో తొలిగిస్తారు. మెడికల్ కాలేజీలో ఎంతో మంది వైద్యం పొందుతారు అక్కడ. అన్ని పర్మిషన్స్ తో కాలేజీ నిర్మించారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలేజీల మీద దాడి చేస్తున్నారు. ఎఫ్టీఎల్ లోకాని..బఫర్ లో కాని లేదని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ సర్వే రిపోర్ట్ ఇచ్చారు. 813 సర్వేనెంబర్లో ఎలాంటి బఫర్ భూమి లేదని అప్పటి జిల్లా కలెక్టర్ రిపోర్టు ఇచ్చారు.

హెచ్ఎండీఏ పర్మిషన్‌తోనే పర్మిషన్ ఉంది. పల్లాపై కేవలం రాజకీయంగా జరుగుతున్న కుట్ర మాత్రమే. అక్రమాలను మేం ఎప్పటికీ సమర్థించం. రాజకీయ ప్రేరేపితపై చర్యలను అధికారు ప్రేరేపించటం కరెక్ట్ కాదు. అధికారం ఉందని రాత్రికిరాత్రే బుల్డోజింగ్ పద్ధతి చేయటం సరికాదు. అధికారులు అత్యుత్సాహం పోవద్దు.. అన్ని పరిశీలించండి. రాజకీయ కక్షలను విద్యాసంస్థలు, ఆసుపత్రులపై రుద్దొద్దు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి టార్గెట్ చేసి సీట్లు పెంచుకొనే అవకాశం ఇవ్వలేదు. మీడియా సమక్షంలో కొలవండి. ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రులు బెడ్స్ దొరకతలేవు. ప్రైవేట్ ఆసుపత్రులు బెడ్స్ కోసం మాకు ఫోన్ చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే 36శాతం డెంగీ కేసు లు పెరిగాయి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులే లేవు. గాంధీ ఆస్పత్రిలో సింపుల్ మెడిసిన్ కూడా అందుబాటులో లేదు. రివ్యూ చేయాల్సింది ప్రజారోగ్యము పైన. రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసింది. జ్వరాలతో రాష్ట్రం అతలాకుతం అవుతోంది. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పెట్టి, ఒక్క డ్రైవ్ తీసుకోవాల్సింది అవసరం.

మంత్రులు రుణమాఫీ పైన సాకులు చెబుతున్నారు. రుణమాఫీ పైన వైట్ పేపర్ రిలీజ్ చేయండి. ఇప్పుడేం సాంకేతిక కారణాలు చెప్పుతున్నారు. గతంలో ఎందుకో రాలేదు సాంకేతిక కారణాలు. ఆర్మూర్ లో రైతులు భారీ ధర్నా చేపట్టారు,రైతులే రైతు సంఘాలే రోడ్ మీదుకు వచ్చి ఆందోళన చేస్తున్నాయి. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటు అయింది. రుణమాఫీపై పెట్టిన గడువులన్నీ జోక్ అయ్యాయి. ప్లానింగ్ లేక కుంటిసాకులు చెబుతున్నరు.

తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మేము 72వేలు కోట్ల రూపాయలు రైతుబంధు ఇచ్చాము. 30 వేల కోట్లు రుణమాఫీ చేశాం. అప్పులు పేర్లు చెప్పి తప్పించుకొనే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. అలవికాని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాన్ని బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎనిమిది నెలల్లో 65 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అంటే నెలకు 8125 కోట్లు ఈ ప్రభుత్వం అప్పు చేస్తుంది. అంటే ఐదు సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం చేయబోయే అప్పు 4 లక్షల 87 వేల 500 కోట్లు. బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలలో నాలుగు లక్షల 26000 వేల కోట్లు అప్పు మాత్రమే చేసింది.

FRBM కింద 42,118 కోట్లు అప్పు చేసింది. వివిధ కార్పొరేషన్ల నుండి 22, 840 కోట్లు అప్పు చేసింది ప్రభుత్వం. ఈ ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు మొత్తం 65 వేల కోట్లు. రేవంత్ రెడ్డి నీకు అప్పులు గురించి మాట్లాడే హక్కు ఉందా? ఆస్తుల కల్పన చేశాం, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించాం. ఉప ముఖ్యమంత్రి అబద్దాలు ప్రచారం చేస్తున్నరు. అడ్డగోలు హామీలు ఇచ్చి..నెరవేర్చలేక బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నరు.

పరిపాలనంతా ఆగమాగం చేశారు. పంచాయతీ సెక్రెటరీలు మాస్ లీవ్ పెట్టాలని నిర్ణయం తీసుకుంటున్నరు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు ఇవ్వలేదు.

గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ అటకెక్కింది. సమస్యల వలయంలో రాష్ట్రం ఉంటే..రాజకీయ కుట్రలకే పరిమితమవుతున్నరు.

# తెలంగాణ టీడీపీ కమిటీలు రద్దు

**హైదరాబాద్,ఆగస్టు25(నమస్తే ఉదయం):** తెలంగాణలో టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా నాయకులు సమిష్టి కృషి చేయాలని టీడీపీ జాతీయ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నేతలతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బాబు వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీ సభ్యత్వాలు, మళ్లీ అధికారంలోకి వచ్చే అంశాలు, పార్టీ నేతల పనితీరుపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ టీడీపీ నాయకులు, తాను ఆశించిన మేరకు పనిచేయడం లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చే సినట్లు సమాచారం. తెలంగాణలో మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితులున్నా యని, దానిని సద్వినియోగం చేసుకుని సమిష్టి నిర్ణయాలతో ప్రజాక్షేత్రంలోకి దూసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. తాను గతంలో కొందరిపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను వారు సక్రమంగా నిర్వర్తించలేకపోయారని, పార్టీ ఆఫీసులో కూర్చుంటే నాయకులు కాలేరని, ప్రజాక్షేత్రంలో పని చేయాలని స్పష్టం చేశారు. తాను గతంలో కొందరికి సహాయం చేశానని, కానీ దానిని వారు దానిని దుర్వినియోగం చేశారని, ఇకపై అలాంటి పొరపాట్లు చేయనని వ్యాఖ్యానించడంతో అక్కడున్న నేతలు ఖంగుతిన్నారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాని స్థానంలో జిల్లాల్లో అడ్‌హక్ కమిటీలు వేసుకోవాలని, రాష్ట్ర అధ్యక్షుడిని వీలునుబట్టి ప్రకటిస్తానన్నారు. తన అంచనాలకు తగినట్లు రాష్ట్ర నాయకులు పనిచేయనందుకే, సమర్థులకు రాష్ట్ర పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నట్లు చెప్పకనే చెప్పారు. పార్టీ సభ్యత్వాలు ఆఫ్‌లైన్- ఆన్‌లైన్‌గా వర్గీకరించామని, ఎక్కువ సభ్యత్వాలు చేసిన వారిని ప్రోత్సహిస్తామన్నారు.

'నాకు ఏపీలోనే సమయం సరిపోవడం లేదు. అక్కడ జగన్ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాడు. దాన్ని మళ్లీ గాడిలో పెట్టాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి నేను ఇక్కడ ఎక్కువ దృష్టి సారించలేను. కిందిస్థాయి నుంచే నాయకత్వం రావాలి. అలా వచ్చిన సమర్థులకే పగ్గాలిస్తా. ఆలోగా మీరు మిమ్మల్ని సమర్థులైన నేతలుగా రుజువుచేసుకోండి.జనంలోకి వెళ్లండి. నన్ను ఇక్కడకు వచ్చి ప్రచారం చేయమని అడగవద్దు. తెలంగాణలో మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంది. దాన్ని మీరే సద్వినియోగం చేసుకోండి' అని దిశానిర్దేశం చేశారు.

చంద్రబాబునాయుడు ఇంకా ఏమన్నారంటే.. తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కొరకు పెట్టిన పార్టీ. హైదరాబాద్ నడిబొడ్డున ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభిం చారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పటికీ కార్యకర్తలు గ్రామాలలో నిలబడి ఉన్నారు.

ఏపీలో సమస్యల వల్ల ఇక్కడ పార్టీకి ఎక్కువ సమయాన్ని ఇవ్వలేకపోయాను. ఏపీలో గత 5 సంవత్సరాలలో పార్టీ నాయకులపైన ఎన్నో కేసులు పెట్టారు. వాటిని ఎదుర్కొంటూనే ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాల్సి వచ్చింది. ఎదురొడ్డి పోరాడాం. రాజీపడకుండా వీరోచితంగా పోరాడి ప్రజలలో విశ్వాసం కల్పించడం వల్ల తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఎప్పుడూ రాని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. సర్వశక్తులు వడ్డి పని చేసే నాయకులను క్షేత్రస్థాయిలో పెట్టాం. గత ఎన్నికలలో 80 మంది కొత్త అభ్యర్థులను నిలబెట్టడం జరిగింది. గెలుపే ధ్యేయంగా పని చేశాం. ఇవ్వన్నీ చేయడం వల్ల పార్టీపై ప్రజలలో నమ్మకం వచ్చింది.ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓటు బ్యాంక్ వచ్చింది. ఇండియాలోనే హిస్టారికల్ విక్టరీని ప్రజలు కూటమికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 4వసారి ముఖ్యమంత్రి అయ్యాక మన ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఇండియా టుడే సర్వేలో మూడ్ ఆఫ్‌ది నేషన్‌లో మనకు హైయెస్ట్ ర్యాంక్ వచ్చే పరిస్థితి ఉంది.

మొదటిసారినేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజులలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. కఠిన నిర్ణయాలు తీసుకుని ప్రజలను కన్విన్స్ చేసి సంస్కరణలను తీసుకొచ్చాం. ఆ రోజు విజన్-2020 తీసుకొచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం వల్ల హైదరాబాద్ సిటీ ఇప్పుడు ఈ స్థాయికి చేరుకుంది. ఆరోజు మన ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీల వల్ల తెలుగు కమ్యూనిటీని ప్రపంచంలో నిలబెట్టే పరిస్థితి వచ్చింది. శంషాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ దేశంలోనే మొట్టమొదటిది. పవర్ సెక్టార్‌లో సంస్కరణలను తీసుకొచ్చాం. ఇటువంటి సంస్కరణల వల్ల సంపద సృష్టించబడిరది. ఇప్పుడు 2047-విజన్‌ను తీసుకుని ముందుకెళ్తున్నాం. అక్రమ అరెస్టు చేసినప్పుడు పేరు తెలియని దేశాలలో కూడా ఉద్యమాలు చేశారు. మనం చేసిన పనులను ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకుంటారనడానికి ఇదొక నిదర్శనం. మబ్బులు వస్తూ ఉంటాయి... కానీ వాటిని ఛేదించుకుని ముందుకు వెళ్లే నాయకత్వం ఉండాలి.

తెలంగాణ రాష్ట్రంలో పార్టీ నాయకత్వం ఇక్కడ ప్రజలలో నమ్మకం కలిగించాలి. ప్రజలలో విశ్వాసాన్ని పెంచుకోవాలి. 2014లో తెలుగు దేశం పార్టీ, బీజేపీ కలిసి పోటీ చేయడం జరిగింది. అప్పుడు తెలుగుదేశంపార్టీకి 22 శాతం ఓట్లు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ, బీజేపీ కలిసి 20 అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్నాం. తెలుగుదేశం పార్టీ 15 అసెంబ్లీ స్థానాలను ఆ ఎన్నికలలో గెలిచింది. అందరూ కలిసి పార్టీని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలో ఆలోచించాలి. రాబోయే రోజులలో పార్టీకి డ్యామేజి జరగకుండా, పార్టీకి గుర్తింపు తీసుకొచ్చే నాయకత్వం ఉండాలి. స్టెప్ బై స్టెప్ పార్టీని బిల్డప్ చేసుకోవాల్సిన అవసరముంది.

జిల్లా స్థాయిలో, పార్లమెంట్ స్థాయిలో ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు స్పందించాల్సిన అవసరముంది. త్వరలో రెండు రాష్ట్రాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తాం.

ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లలోనూ రెండు విధానాలలోనూ మెంబర్ షిప్‌ను చేసుకుందాం. ప్రజలు ఆమోదించిన నాయకత్వాన్ని తయారు చేసుకోవాలి. గ్రామ కమిటీలను, మండల కమిటీలను, నియోజకవర్గ కమిటీలను, పార్లమెంట్ పార్టీ కమిటీలను, అనుబంధ సంఘాల కమిటీలను, రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నాం. త్వరలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ స్థాయిలలో అడ్‌హక్ కమిటీలను నియమిస్తాం. పని చేసే వ్యక్తులను గుర్తించి పదవులు ఇద్దాం. పార్టీ విధానాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలి. మంచి నాయకత్వాన్ని అభివృద్ధి చేద్దాం. ప్రజలలో ఉండేవాళ్లని ప్రోత్సహించి పదవులను ఇద్దాం. అందరి అభిప్రాయాలను తీసుకుని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం. ప్రజా సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి.

ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్‌గౌడ్, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామమోహన్‌రావు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ నాయకులు కాట్రగడ్డ ప్రసూన, బండి పుల్లయ్య, మండూరి సాంబశివరావు, పొగాకు జయరామ్, కె. గోపి, తెలుగుదేశం ప్రకాష్ రెడ్డి, పోలంపల్లి అశోక్, సామ భూపాల్ రెడ్డి, అజ్మీరా రాజునాయక్, గడ్డి పద్మావతి, కూరపాటి వెంకటేశ్వర్లు, జివిజి నాయుడు, షేక్ ఆరిఫ్, నెల్లూరి దుర్గాప్రసాద్, శ్రీనివాసా నాయుడు, బుగిడి అనూప్ కుమార్, డా.ఎ.ఎస్.రావు, పర్లపల్లి రవీందర్, గజేంద్ర గౌడ్, ముంజా వెంకట్రాజం గౌడ్, వెలివెల దుర్గారావు, కుందారపు కృష్ణాచారి, కందికంటి అశోక్ కుమార్‌గౌడ్, ఇల్లెందుల రమేష్, గుళ్లపల్లి ఆనంద్, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, యాదా గౌడ్, విద్యాసాగర్ రావు, సూర్యదేవర లత తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంషాబాద్‌కు రానున్న
# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శంషాబాద్, ఆగస్టు 25(నమస్తే ఉదయం):** చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం శంషాబాద్ లో పర్యటించి ఉన్నారు. తొండుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి పనులు నతనడకన నడుస్తుండడంతో స్థానిక బిజెపి నాయకులు కొండ పరమేష్ గౌడ్ తదితరులు ఇటీవల కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడారు. సంబంధిత అధికారుల సమక్షంలో సోమవారం బ్రిడ్జి నిర్మాణం పనులపై సమీక్షించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఆయన తొండుపల్లి వద్దకు రానున్నారని తెలిపారు.

## వైద్య కోర్స్ సీట్ సాధించిన విద్యార్థికి
# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆర్థిక సహాయం

### విద్యార్థి తండ్రికి 25 వేల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, ఆగస్ట్ 25(నమస్తే ఉదయం):** వైద్య కోర్సులో సీటు సాధించిన అభ్యర్థికి దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జిఎంఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన నర్కుల ఆంజనేయులు కుమారుడు అరుణ్ కుమార్ కు తమిళనాడు లోని ఓ ప్రముఖ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ రావడంతో



విద్యార్థి తండ్రికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

అతనికి పై చదువుల ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూధన్ రెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... విద్యాభివృద్ధితోనే సమాజంలోని కుటుంబాలన్నీ అభివృద్ధికి నోచుకుంటాయని అందుకోసం తల్లిదండ్రులు పిల్లలను విధిగా చదివించాలన్నారు.

## రైతులందరికీ షరతుల్లేకుండా
# 2లక్షల రుణమాఫీ చేయాలి

### - ఎఐఎఫ్ బి రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాములు యాదవ్ డిమాండ్





**ఎల్ బి నగర్,ఆగస్టు25(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో రైతులందరికీ రూ.2 లక్షల లోపు రుణాలను ఎలాంటి షరతుల్లేకుండా సంపూర్ణంగా మాఫీ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్ బి) పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి రాములు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సిఎం ఇప్పుడు అనేక షరతులు విధించడంతో సగానికిపైగా రైతులు రుణమాఫీ కాలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు పెట్టి, ఇప్పుడు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇంకా 40 శాతం మందికి ఇంకా మాఫీ చేయలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మాదిరిగా రైతులు బ్యాంకుల చుట్టూ కాగితాలు పట్టుకొని తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. రుణమాఫీలో పొరపాటు జరిగిందని ఇప్పటికే మంత్రులు ఒప్పుకొన్నారని తెలిపారు. అర్హులందరికీ రుణమాఫీ చేయాలని, లేనిపక్షంలో ఎఐఎఫ్ బి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

### - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు25(నమస్తే ఉదయం):** హైదర్‌గూడ, రాధాకృష్ణ నగర్ కాలనీలో అప్పి రెడ్డి బొమ్మ రెడ్డి , పద్మా రెడ్డి నిర్వహిస్తున్న సంస్కృతి రూరల్ ఆర్ట్ సెంటర్ లో ఆదివారం జరిగిన అంతర్జాతీయ విద్యార్థుల ఆర్ట్ ఎగ్జిబిషన్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి, ప్రోగ్రెస్ ఆఫ్ ఆర్ట్ బర్డ్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య



విద్యార్థినికి సర్టిఫికెట్‌ను అందచేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

అతిథులుగా హాజరైనారు. కళారత్న ఆర్ రమేష్ బాబు కూడా విచ్చేసి సరస్వతీ మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఈ కార్యక్రమాన్ని కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలసి ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో చిత్రలేఖన విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు మెడల్‌లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందజేసినారు. దాని తర్వాత ప్రతి నెల చివరి ఆదివారము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, మోంద్ర కొమురయ్య, మ్యాడం రామేశ్వర్ రావు, జీ. సురేందర్ రెడ్డి, జీ. సుధాకర్ రెడ్డి, సాబాద విజయ్ కుమార్, సులిగే వెంకటేష్, నల్లింగ్ రమేష్, కే. కిరణ్ చారి, కే. కృష్ణ, ఎస్. వేణు గోపాల్ రెడ్డి, కే. మహేందర్, టీ. ఇంద్రారెడ్డి, శివరాజ్ గౌడ్, కే. లింగం, కే. శ్రీనివాస్, కే. శివ కుమార్, కే రామకృష్ణ, జంగయ్య, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్దశంఖ్యలో పాల్గొన్నారు.





# రసాయనిక ఎరువులు వద్దు..వర్మి కంపోస్ట్ ముద్దు..

### - గాదే రాజశేఖర్, బంకట్ లాల్ భాటి

**శంషాబాద్,ఆగస్టు 25(నమస్తే ఉదయం):** రసాయనిక ఎరువులు వాడటం మానేసి వర్మి కంపోస్టు ద్వారా వ్యవసాయం చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని బంకట్ లాల్ బాటి . గాదే రాజశేఖర్ సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త విధానాలను హందిపుచ్చుకొని వ్యవసాయంలో లాభాలు పొందాలని సూచించారు.

రైతులు వర్మి కంపోస్టు ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేస్తే మంచి ఫలితాలు లభిస్తుందని రైతులు బంకట్ లాల్ బాటి. గాదే రాజశేఖర్ సూచించారు. శంషాబాద్ మండలంలోని గండిగూడ లో ఉన్న హీరాలాల్ భాటి గార్డెన్ లో సీసీఐఆర్ . కేంద్రీయ ఔషధ సుగంధ మొక్కల పరిశోధన సంస్థ. సర్వోదయ మండలి సహకారంతో ఆదివారం ఏర్పాటుచేసిన సదస్సులో శంషాబాద్. జడ్చర్ల. షాద్ నగర్ తదితర ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యుడు గాదే రాజశేఖర్. రైతు బంకట్ లాల్ బాటి మాట్లాడుతూ నాలుగు అంచల వ్యవసాయ విధానం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తమ వ్యవసాయ క్షేత్రంలో పసుపు. మునగ. బెండ. మహాగని పంటలను ఏకకాలంలో పండించడం జరుగుతుందని వివరిం చారు. మరోవైపు సుగంధ. ఔషధ మొక్కల పెంపకం వలన రైతులకు పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

సుగంధ మొక్కల నుండి సుగంధ తైలాన్ని తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఎరువులు క్రిమిసంహారక మందులు వాడకుండా సహజమైన పద్ధతిలో సాగు చేస్తే ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుందని పెద్ద మొత్తంలో దిగుబడులు పెరిగే అవకాశం కూడా ఉంటుందని గాదే రాజశేఖర్. బంకట్ లాల్ రైతులకు వివరించారు. వ్యవసాయ పొలాల్లో స్ప్రే చేసే విధానాన్ని అందుకోసం ఉపయోగించే పరికరాలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో కేంద్రీయ ఔషధ సుగంధ మొక్కల పరిశోధన సంస్థ టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్ కుమార్. రైతులు కొండారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ బాలేష్. సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీనివాస్. ఉదయ్ గౌడ్. శ్రీశైలం యాదవ్. గాదే రామ్మోహన్. కృష్ణ పటేల్. మహమ్మద్ సలీం వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై
# పి.ఆర్.టి.యుటిఎస్ సంఘం నిరంతర పోరాటం చేస్తుంది

### రాజేంద్రనగర్ మండల పి.ఆర్.టి.యుటిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక.. అధ్యక్షులుగా సుదర్శన్

**రాజేంద్రనగర్,ఆగస్టు 25(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ మండల పి.ఆర్.టి.యుటిఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా శివరాంపల్లి పాఠశాలకు చెందిన సుదర్శన్ ఎన్నికయ్యారు.

శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలు పి. ఆర్.టి.యుటిఎస్ సంఘంతోనే

సాధ్యమైతుందన్నారు.ఉపాధ్యాయుల సమస్యలపై పి.ఆర్.టి.యుటిఎస్ సంఘం నిరంతర పోరాటం చేస్తుందని,ఏకీకృత సర్వీస్ రూల్ సాధనకై కృషి చేస్తామని జిపిఎఫ్ బకాయిలు మెడికల్ రియంబర్స్మెంట్ తదితర బకాయిలను వెంటనే చెల్లించడానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో రాష్ట్రంలో ముందుంటున్న సంఘం పిఆర్టియు సంఘం అని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సర్వీస్ రూల్స్,డిఎలు, పిఆర్సి,సిపిఎస్ రద్దు,పెండింగ్ బిల్స్ వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.సుదర్శన్,గౌరవ అధ్యక్షులు మాణిక్యంరెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, అసోసియేట్ అధ్యక్షులు అల్లాహ వలి,రవీందర్



రెడ్డి, ఉపాధ్యక్షులు సత్తయ్య గౌడ్,మహిళా ఉపాధ్యక్షులు కల్పన, కార్యదర్శి వెంకటయ్య,అమ్తుల్ అలీం మహిళా కార్యదర్శి, రోహిణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు బంధయ్య, నరేందర్ రెడ్డి తెలిపారు.

ఎన్నికైన వారు రెండు సంవత్సరాల పదవికాలంలో కొనసాగుతారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు సురేష్,వహీద్, సుధాకర్, సురేష్ చారి,శ్రీనివాస్ రెడ్డి, హెడ్ మాస్టార్ కిషన్ ఝాన్సీ, రవి, జవర్ లాల్, గోవర్ధన్, అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రైని వైద్య విద్యార్థిని హత్యను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 25(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో నవ యువ యూత్ క్లబ్‌ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రైల్వే స్టేటస్ బుద్వేల్‌లో కోల్‌కత్తాలో ట్రైనీడాక్టర్‌ను ఆత్యాచారం పై నిరసన వ్యక్తం చేశారు.

బుద్వేల్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ కోల్కతాలో ట్రైనీ డాక్టర్పై సామూహిక అత్యాచానికి పాల్పడి హత్యచేసిన నిందితులను కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

దేశంలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని నిందితులను కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. నేటి సమాజంలో మహిళాలకు రక్షణలేకుండా పోయిదన్నారు. అదేవిదంగా సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ... మహిళలు బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న అఘా యిత్యాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమవు తున్నాయని సమజంలోపెరుగుతున్న హింసకు కారణాలను సమూ లంగా తొలగిస్తే తప్ప ఇలాంటి ఘటనలు జరగవ న్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, రామారావు, ధనుంజయ్, శేఖర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.





క్రొవత్తులతో నివాళులు అర్పిస్తున్న యువకులు



సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం

## చూస్తేనే షాకిస్తున్న
# విద్యుత్ స్తంభాలు

**గద్వాల టౌన్,ఆగస్టు25(నమస్తే ఉదయం):** గద్వాల పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు పలు ప్రాంతాలలో ఇనుప స్తంభాలు మార్చకపోవటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ లైన్ల కోసం గతంలో ఇనుప స్తంభాలను ఏర్పాటుచేశారు. వాటితో ప్రమాదాలు పొంచి ఉండడంతో క్రమంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ.. ఇప్పటికీ గద్వాల పట్టణంలోని పలు వార్డులలో ఇనుప స్తంభాలే దర్శనమిస్తున్నాయి. వీటి ద్వారా ప్రమాదాలు జరుగుతాయని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలను మార్చి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఆదేశాలు ఇచ్చినా.. క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో అది అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నా యి. పలు వార్డులలో నిత్యం వందలాది మంది రద్దీగా ఉండే ప్రాంతాలలో విద్యుత్ లైట్ల కోసం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రమాదభరితంగా మారాయి. విద్యుత్ స్తంభాలు దిగువ భాగంలో తుప్పుపట్టాయి. వర్షాకాలంలో విద్యత్‌స్తంభాలు తాకడంతో షాక్ గురయ్యే అవకాశం ఉంది. 10వ వార్డులో ఇనుప స్తంభాలను మార్చి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని 10వ వార్డు కౌన్సిలర్ విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారుల నుంచి స్పందన లేదు. ప్రమాదాలు జరిగితే ఎవరూ బాధ్యులని వారు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి, తగిన చర్యలు చేపట్టాని కౌన్సిలర్ కోరారు.

## అందరూ థియేటర్‌కు పోతారు 29న
# సరిపోదా శనివారం చూస్తారు : నాని

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29, 2024న



తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. తాజాగా పలు ప్రాంతాల్లో చిత్ర యూనిట్ చేసిన ప్రమోషన్ కు అనూహ్య స్పందన వచ్చింది. ఈనెల 29న సినిమా విడుదలకాబోతుంది. అందులో భాగంగా శనివారంనాడు రాత్రి 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని నోవాటెల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సరిమప.. ప్రమోషనల్ సాంగ్ కూడా విడుదలైంది. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ థ్యాంక్స్. వచ్చిన దర్శకులకు నాతో కనెక్షన్ వుంది. త్వరలో తెలుస్తుంది మీకు. సినిమా గురించి చాలా చెప్పేశాను. టీజర్, ట్రైలర్ ఏది రిలీజ్ చేసినా అందరూ ఓన్ చేసుకుని ఆదరించారు.

ట్రైలర్‌లో చిన్నగా అరిశాను. ఈనెల 29న అందరూ అంతరేంజ్ లో సక్సెస్ ఇవ్వాలి. వివేక్ ఏమి తీశాడో 29న మీకే తెలుస్తుంది. వివేక్ శివతాండవం ఈ సినిమాలో చూపించాడు. ఇది వివేక్ కు మైల్ స్టోన్‌లా వుంటుంది.

మా కష్టాన్ని చూసి మీరు ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నా. జేక్స్ నా ఫ్యాన్. టెన్షన్ వున్నప్పుడు జేక్స్ ఆర్.ఆర్. ఇంటే రిలీఫ్‌గా వుంది. సినిమాటో గ్రాఫర్ మురళీ గారు చాలా కేర్ తీసుకుని టేక్ ఎన్ని అయినా కాంప్రమైజ్ కాలేదు. ఇక ఎడిటింగ్ చాలా అద్భుతంగా చేశాడు.

# 'సారంగపాణి జాతకం' టైటిల్ ఖరారు


శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఇదివరకే 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' లాంటి చక్కటి విజయవంతమైన సినిమాలు వచ్చాయి. తాజాగా వాళ్లిద్దరి కలయికలో ప్రియదర్శి కథానాయకుడిగా మరో చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'సారంగపాణి జాతకం' అనే టైటిల్ ఖరారు చేయగా, ఈ రోజు టైటిల్ తో పాటు ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు.

చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రారంభం నుంచి ముగింపు వరకు నవ్వించే ఓ పూర్తిస్థాయి జంధ్యాల గారి తరహా వినోదాత్మక సినిమా ఇది. మోహనకృష్ణ ఇంద్రగంటి ఈ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఆయనతో మా సంస్థలో మూడో చిత్రమిది. ప్రియదర్శి, 'వెన్నెల' కిశోర్, వైవా హర్ష, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల వంటి హేమాహేమీలు ఈ కథలో భాగం అయ్యారు. హీరోయిన్ రూప కొడువాయూర్, వడ్లమాని శ్రీనివాస్, రూపాలక్ష్మి, కల్పలత లు కూడా మంచి పాత్రలు చేశారు. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నత స్థాయిలో ఉంటుంది. ఇందులో నాలుగు పాటలు ఉన్నాయి. వివేక్ సాగర్ అద్భుతమైన బాణీలు అందించారు. సంగీతానికి సినిమాలో మంచి ప్రాముఖ్యం ఉంది. మా సంస్థలో 15వ చిత్రమిది. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం', 'యశోద' – హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకులకి మరో మంచి సినిమా అందివ్వబోతున్నాం. 90 శాతం చిత్రీకరణ పూర్తి అయ్యింది. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖలో ఇప్పటి వరకు నాలుగు షెడ్యూల్స్ పూర్తి చేశాం. నేటి నుండి సెప్టెంబరు 5 వరకి రెండు పాటలు, మిగితా సన్నివేశాలు చిత్రీకరణతో సినిమాని పూర్తి చేస్తున్నాం" అని అన్నారు.




# సెప్టెంబర్ 8న తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఎలక్షన్స్ జరిగి రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి. రెండేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా



సెప్టెంబర్ 8వ తేదీన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించాలని ఛాంబర్ సభ్యులు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఛాంబట్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఫిలింఛాంబర్ స్థాపించి 14 సంవత్సరాలు అయ్యింది. ఎలక్షన్స్ కోసం అడ్వైజర్లుగా సుదర్శన్ థియేటర్ అధినేత భాస్కరరావు, నిర్మాత గురురాజ్, జె వి ఆర్ గార్లు వ్యవరిస్తున్నారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా అడ్వకేట్ కె వి ఎల్ నరసింహారావు గారు వ్యవహరిస్తారు. సెప్టెంబర్ 1వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమౌతుంది. 8వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తారు. ఛాంబర్ లో 1000 మంది ప్రొడ్యూసర్స్, 16000 మంది 24 క్రాఫ్ట్స్ మెంబెర్స్ వున్నారు. సభ్యులకు ఇన్సూరెన్స్, సభ్యుల పిల్లలకు స్కాలర్షిప్ అందిస్తున్నాము. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ఛాంబర్ పనిచేస్తుంది. సభ్యులందరు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నాను. అలాగే తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డ్స్ నిర్వహిస్తోంది. అవార్డ్ కమిటీని ఎఫ్ డి సి వారు ప్రకటించారు. తెలంగాణకు సంబంధం లేనివ్యక్తులు ఎఫ్‌డిసిలో పనిచేస్తున్నారు. మా ఛాంబరుకు ప్రాధాన్యం లేకుండా చేశారు. దీన్ని నేను ఖండిస్తున్నాను. కమిటీని రివైజ్ చెయ్యాలని కోరుతున్నాను అన్నారు.

# నాదారి నాదే



స్టార్ హీరోయిన్ సమంత.. కొన్నేళ్ల క్రితం మయోసైటిస్ బారిన పడ్డ విషయం తెలిసిందే. యశోద మూవీ టైమ్ లో తాను మయోసైటిస్ వ్యాధి బారిన పడ్డట్టు ప్రకటించిన సామ్.. ఆ తర్వాత ట్రీట్మెంట్ తీసుకుంది. కాస్త గ్యాప్ తర్వాత అప్పటికే తన చేతిలో ఉన్న విజయ్ దేవరకొండ ఖుషీ మూవీతో పాటు సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ ను కంప్లీట్ చేసింది. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ సరసన నటించిన ఆమె.. వెబ్ సిరీస్ షూటింగ్ లో ఆరోగ్యపరంగా బాగా ఇబ్బంది పడింది. ఆ తర్వాత మళ్లీ విదేశాలకు వెళ్లిన సామ్.. అక్కడ ఆధ్యాత్మిక చింతనలో మునిగి తేలింది. కొండలు కోనలు తిరిగి ప్రకృతిని ఆస్వాదించింది. కొన్ని రోజుల క్రితం ఇండియా వచ్చిన అమ్మడు... మళ్లీ సినిమాలు చేసేందుకు సిద్ధమైంది. త్వరలోనే సిటాడెల్ సిరీస్ తో సందడి చేయనుండగా.. తన సొంత బ్యానర్ పై మూవీ ప్రకటించింది. మరిన్ని ప్రాజెక్టులను లైన్ లో పెట్టేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆమె రెండో పెళ్లి గురించి కూడా జోరుగా ప్రచారం సాగుతోంది. నాగచైతన్య, సమంత కొన్నేళ్ల క్రితం గ్రాండ్‌గా పెళ్లి చేసుకోవడం.. ఆ తర్వాత విడాకులు తీసు కోవడం.. చై రీసెంట్‌గా హీరోయిన్ శోభితతో ఎంగేజ్మెంట్ చేసుకోవడం.. ఇవన్నీ తెలిసిందే. అదే సమయంలో సామ్ రెండో పెళ్లిపై కూడా వార్తలు వచ్చాయి. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ డైరెక్టర్ రాజ్ తో సామ్ ప్రేమలో ఉందని టాక్ వినిపించింది. ఆ సిరీస్ సెకండ్ సీజన్ లో ఆమె నటించింది. అప్పటి నుంచి వారిద్దరూ ప్రేమలో ఉన్నారని.. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే సమంత కానీ, రాజ్ కానీ రూమర్లపై రియాక్ట్ కాకపోవడం.. ప్రేమ విషయం నిజమేనని కొందరు అంటున్నారు.

అదే సమయంలో సామ్ నిన్న పెట్టిన ఇన్ స్టా పోస్ట్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. సమ్ థింగ్ స్పెషల్ రాబోతోంది.. స్టే ట్యూన్డ్ అంటూ ఆమె పోస్ట్ పెట్టడంతో నెట్టింట జోరుగా చర్చ సాగింది. రాజ్ తో ఎంగేజ్మెంట్ డేట్ ను అనౌన్స్ చేస్తుందని చాలా మంది కామెంట్స్ పెట్టారు. ఫ్యాన్స్ మాత్రం.. మూవీ అప్డేట్ అయ్యి ఉంటుందని అంచనా వేశారు.

## దీపావళి కానుకగా
# అక్టోబర్ 31న "లక్కీ భాస్కర్"

వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ "మహానటి", "సీతారామం" వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. దుల్కర్ సల్మాన్ అభిమానులు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులు సైతం "లక్కీ భాస్కర్" విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి తోడు ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన "శ్రీమతి గారు" గీతం, టైటిల్ ట్రాక్ తో పాటు, టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో ప్రేక్షకులలో సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. ఇక ఈ చిత్రాన్ని మొదట సెప్టెంబర్ 7 వ తేదీన విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా విడుదల చేయాలని నిర్ణయించారు. దీపావళి సందర్భంగా ఈ చిత్రం అక్టోబర్ 31న థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. "లక్కీ భాస్కర్" కోసం ఇంతలా ఎదురు చూస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూనే.. నిర్మాణాంతర కార్యక్రమాలు పూర్తి చేయడానికి అదనపు సమయం పడుతుందని, అందుకే విడుదల తేదీ మారిందని నిర్మాణ సంస్థ వివరించింది. వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించడం కోసం, డబ్బింగ్ సహ అన్ని సాంకేతిక విభాగాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పని చేస్తున్నట్లు తెలిపింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని, ప్రతి భాషలో మాతృ భాష అనుభూతిని అందించ డానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.



# జస్టిస్ హేమ కమిటీ రిపోర్టుతో ప్రకంపలు

మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! అందులో వెల్లడైన విషయాలతో యావత్తు చిత్ర పరిశ్రమ అవాక్కైంది. తాజా దీనిని ఉద్దేశించి నేచురల్ స్టార్ నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నివేదికలో విషయాలు తెలుసుకుని ఎంతో బాధపడినట్లు వెల్లడించారు. 'హేమ కమిటీ ఇచ్చిన నివేదికలో విషయాలు తెలుసుకుని షాక్ అయ్యాను. నా హృదయం ముక్కలైంది. నా సెట్స్‌లో లేదా చుట్టుపక్కల ఇలాంటి సంఘటనలు జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. మెయిన్ స్ట్రీమ్ మూవీస్‌కు సంబంధించి ఇలాంటివి జరగవని నేను అనుకుంటున్నా. భారీ చిత్రాలను తెరకెక్కించడం కోసం ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. నా చుట్టూ ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండి ఉండొచ్చు. అందుకే నా లొకేషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు ఎప్పుడూ నా దృష్టికి రాలేదు. కాబట్టి, ఈ నివేదిక గురించి చదివినప్పుడు.. 'ఇలా ఎక్కడ జరుగుతుంది' అని షాకయ్యా. సినీ రంగంలో రాణించాలని, తమ




కలలు నెరవేర్చుకోవాలని ఆసక్తితో చాలామంది మహిళలు ఇప్పటి రోజుల్లో పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. గతంతో పోలిస్తే ఇండస్ట్రీపై ఆసక్తి చూపించే మహిళల సంఖ్య ఇప్పుడు మరింత పెరిగింది. వారు రాణించడానికి ఇక్కడ అనువైన పరిస్థితులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన నివేదికలో షాకింగ్ విషయాలు బయటకొచ్చాయి. ఈ నివేదిక భారతీయ చిత్ర పరిశ్రమలు అన్నింటిలోనూ చర్చకు దారితీసింది. దీంతో పలు చిత్రపరిశ్రమలకు చెందిన నటీనటులు తమ అభిప్రాయాలను ధైర్యంగా తెలియజేస్తున్నారు. కోలీవుడ్‌లోనూ కాస్టింగ్ కౌచ్ ఉందని యువ నటి సనమ్‌శెట్టి పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నివేదికల మీద నివేదికలు విడుదల చేసినంత మాత్రాన ఉపయోగం లేదని బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా అన్నారు. ఇదే విషయంపై మలయాళ నటుడు టొవినో థామస్కూడా మాట్లాడారు. 'కమిటీతో నేను మాట్లాడాను. మలయాళ చిత్ర పరిశ్రమలో మాత్రమే ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఒకవేళ ఇదే విధమైన కమిటీని ప్రపంచవ్యాప్తంగా ఏ పరిశ్రమలో ఏర్పాటుచేసినా.. ఈ సమస్య ప్రతిచోటా ఉందనే విషయం అందరకూ తెలుస్తుంది. ఇప్పుడు అందరూ మా చిత్ర పరిశ్రమలో ఇలా జరుగుతుందని మాట్లాడుతుంటే నేను ఈ పరిశ్రమలో వ్యక్తినే కాబట్టి నాకెంతో బాధగా ఉంది. ఇలాంటి వాటికి పాల్పడిన వారికి తప్పక శిక్ష పడాలని టోవినో అన్నారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733